క్లుప్తంగా

దుమ్మును భరించలేం

మైనింగ్ వాహనాలను దారి మళ్లించాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కడ్తాల్: మండల పరిధిలోని చల్లంపల్లి, వంపుగూడ గ్రామాల మీదుగా నిత్యం 100కు పైగా మైనింగ్ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని, దీంతో దుమ్ము చెలరేగి అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆయా గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు వెంటనే వాహనాలను దారి మళ్లించాలని డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్దార్ ముంతాజ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిత్యం మైనింగ్ వాహనాలు రాకపోకలతో విపరీతమైన దుమ్ము ధూళి వ్యాపిస్తోందన్నారు. ఇళ్లలో ప్రశాంతంగా భోజనం చేయని పరిస్థితి నెలకొందని వాపోయారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ బ్లాక్ అధ్యక్షుడు రామకృష్ణ, మండల అధ్యక్షులు అశోక్, సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు లక్పతినాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేసీ వేణుగోపాల్‌ను కలిసిన 'మల్రె'



కేసీ వేణుగోపాల్‌ను సన్మానిస్తున్న నిరంజన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను ఆదిబట్ల మున్సిపాలిటీ చైర్మన్ మల్రెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలో ఓ కార్యక్రమంలో పీసీసీ ఇన్‌చార్జి దీపాదాస్‌మున్షీ, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచందర్‌రెడ్డి తదితరులను ఆయన కలిశారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం



సీసీ కెమెరాలు అందజేస్తున్న బాలుడి కుటుంబీకులు

ఇబ్రహీంపట్నం రూరల్: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని ఇబ్రహీంపట్నం ఎస్ఐ రామకృష్ణ పేర్కొన్నారు. ఆదిబట్ల మున్సిపాలిటీ మంగళ్‌పల్లికి చెందిన బాలుడు చిలుక జైవీర్ పుట్టిన రోజును పురస్కరించుకొని కుటుంబసభ్యులు మహమ్మాయి దేవాలయానికి సీసీ కెమెరాలు వితరణ చేశారు. వీటిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఈసీ శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎస్ఐ రామకృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. నేరాలు అదుపు చేయడానికి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కీలుకత్తి అశోక్‌గౌడ్, నాయకులు రాములు, కృష్ణ, అంజయ్య, శ్రీనివాస్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సత్యనారాయణను కలిసిన కాంగ్రెస్ నేత



ఇబ్రహీంపట్నం: మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణను ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ నాయకుడు తాళ్ల మహేశ్‌గౌడ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి స్థానిక రాజకీయాలపై చర్చించారు.

'కాంగ్రెస్ నేతల తీరు సరికాదు'

శంకర్‌పల్లి: నగరంలోని నాంపల్లి బీజేపీ కార్యాలయంపై మంగళవారం కాంగ్రెస్ నేతలు దాడి చేయడాన్ని శంకర్‌పల్లి బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ నేతలు తమ తీరును మార్చుకోవాలన్నారు. శంకర్‌పల్లిలో బుధవారం నాయకులు మాట్లాడుతూ.. మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే స్పందన మరో విధంగా ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో శంకర్‌పల్లి మండల అధ్యక్షుడు రాములుగౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా రహదారులు

- ఛిద్రమైన రోడ్లతో నిత్యం ప్రమాదాలు
- పట్టించుకోని అధికార యంత్రాంగం

మాడ్గుల: అస్తవ్యస్తమైన రోడ్లతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఓ వైపు గుంతలు, మరోవైపు రాహదారి పైకి కమ్ముకొచ్చిన ముళ్ల చెట్లతో ప్రయాణం నరకప్రాయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాడ్గుల నుంచి ఆమనగల్లుకు వెళ్లే రహదారిలో ముళ్ల చెట్లు దట్టంగా పెరిగిపోయి రాకపోకలు సాగించేందుకు అవరోధంగా మారాయి. రోడ్డు పైకి చెట్ల కొమ్మలు వ్యాపించడంతో ప్రయాణించేటప్పుడు తీవ్ర ఇక్కట్లు పడుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. దీంతో మూలమలుపుల వద్ద ఎదుట వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో తరచూ ప్రమాదాలు సైతం చోటుచేసుకుంటున్నాయి.

గుంతలమయంగా రోడ్డు

మరోవైపు ఇర్విన్ నుంచి ఆమనగల్లుకు వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. దీంతో ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు. ఈ మార్గంలో ప్రయాణించాలంటే వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫలితంగా అనేక సార్లు ప్రమాదాలు జరిగిన ఉదంతాలు ఉన్నాయి.



గుంతలమయంగా మారిన ఇర్విన్ రోడ్డు

పలువురు మృత్యువాత సైతం పడ్డారు. ఈ సమస్యపై అధికారులు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం మేల్కొని రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

చర్యలు తీసుకోవాలి

మాడ్గుల, ఇర్విన్ ప్రధాన రాహదారులల్లో ముళ్ల చెట్లు విపరీతంగా పెరిగాయి. నిత్యం ప్రమాదపు గుంతలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురై మత్యువాత పడుతున్నారు. మూల మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించటం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.



– అశోక్, ఇర్విన్, మాడ్గుల



ఆమనగల్లు: శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

మున్సిపల్ అభివృద్ధికి ప్రాధాన్యం

కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డి

ఆమనగల్లు: మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు. పట్టణంలోని గ్రంథాలయం సమీపంలో రూ.58 లక్షలతో నిర్మించే సీసీ రోడ్లు, రూ.25 లక్షలతో మురుగు కాలువల నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆమనగల్లు మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలను రాజకీయాలకు అతీతంగా చేపడుతున్నామన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలను నాణ్యతగా చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కమిషనర్ వసంత, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత, వైస్‌చైర్మన్ భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్లు పాండురంగయ్య, శ్రీశైలం, కౌన్సిలర్లు లక్ష్మణ్, చెన్నకేశవులు, కృష్ణనాయక్, కృష్ణయాదవ్, శ్రీకాంత్‌సింగ్, వెంకటమ్మ, విజయ్‌కృష్ణ, రాములునాయక్, శ్రీధర్, పాషా, మాజీ ఎంపీపీ అనిత విజయ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే కసిరెడ్డి ప్రారంభించారు.

నిధులు మంజూరు చేయండి

కడ్తాల్: మండల పరిధిలోని చల్లంపల్లి గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ నాయకుడు చల్లా సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం గ్రామస్తులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని కలిశారు. వంపుగూడ, చల్లంపల్లి గ్రామాల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్‌లైన్ ఏర్పాటుతో పాటు, 33 కేవీ విద్యుత్ లైన్లను ఇళ్లపై నుంచి తొలగించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అశోక్, మాజీ సర్పంచ్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కడ్తాల్: పీఆర్‌టీయూటీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అనంతరం పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. పీఆర్‌టీయూ టీఎస్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుంటుందన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్షురాలు పద్మావతమ్మ, ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీత, వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, నాయకులు, అధికారులు ఉన్నారు.

'ఓర్వలేక ప్రతిపక్షాల దుష్ప్రచారం'

ఆమనగల్లు: రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజాపాలనను చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జి ఎలుగొండ మధుసూదన్‌రెడ్డి ఆరోపించారు. ప్రజాపాలనకు ప్రజలంతా అండగా నిలవాలని ఆయన కోరారు. ఆమనగల్లు పట్టణంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులు కేశవులు, చంద్రయ్యలతో కలిసి ఆయన మాట్లాడుతూ.. వనపర్తి జిల్లాలో ఈ నెల 9న ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటున్నారని



విలేకరులతో మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి

చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను రేవంత్‌రెడ్డి సర్కార్ అమలు చేస్తుందని ఆయన చెప్పారు. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన చెప్పారు.

'పోలీసుల తీరుపై ఫిర్యాదు చేస్తా'

యాచారం: పోలీసుల తీరుపై ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి ఫిర్యాదు చేయనున్నట్లు మాజీ వైస్ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దెంది రాంరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ.. యాచారం పోలీసులు చిన్న, చిన్న విషయాల్లో తల దూర్చుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. పోలీసుల తీరుతో రేవంత్‌రెడ్డి సర్కార్‌కు చెడ్డపేరు వస్తుందన్నారు. పోలీసుల వ్యవహారంతో ఇబ్బందులు పడిన వారితో కలిసి ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

డ్రమ్ సీడర్ పద్ధతితో మేలు



తమ్మలోనిగూడలో డ్రమ్ సీడర్ యంత్ర పని తీరును వివరిస్తున్న ఏఓ

యాచారం: రైతులు ఆధునిక పద్ధతిలో వరి సాగు చేసి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి పొందాలని మండల వ్యవసాయాధికారి రవినాథ్ సూచించారు. మండల పరిధిలోని తమ్మలోనిగూడ గ్రామంలో బుధవారం పన్నీరు వెంకటేష్ వ్యవసాయ పొలంలో డ్రమ్ సీడర్ పద్ధతితో వరి సాగు చేసే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ విధానంలో ఎకరా పొలంలో పది కిలోల విత్తనాలు సరిపోయే అవకాశం ఉందన్నారు. డ్రమ్ సీడర్ పద్ధతిలో రైతులకు కూలీల ఖర్చుతో పాటు నీటి వనరులు తక్కువగా ఉండే వినియోగించే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వసంత తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి భూమిపూజ



పాఠశాలలో పనులు ప్రారంభిస్తున్న రాఘవేందర్‌రెడ్డి తదితరులు

ఇబ్రహీంపట్నం రూరల్: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూడిద రాఘవేందర్ రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని కప్పపహాడ్ గ్రామంలో రూ.7 లక్షలతో ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు, వివిధ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో రూ.7 లక్షలు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఈ ఉస్మాన్, ఎస్ఎంసీ చైర్మన్ మంజులబాల్‌రెడ్డి, నాయకులు సతీష్‌గౌడ్, బాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, అశోక్, అంజనేయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం



చైర్ పర్సన్ గీతను సత్కరించిన రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు

ఆమనగల్లు ఏఎంసీ చైర్ పర్సన్ గీత

ఆమనగల్లు: ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌ను అభివృద్ధి పరిచి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చైర్ పర్సన్ యాట గీత అన్నారు. మార్కెట్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. బుధవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణలో చైర్ పర్సన్‌ను రైస్‌మిల్లర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వ్యవసాయరంగం అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. సంక్రాంతి పండుగ అనంతరం అర్హులైన రైతులందరికీ రైతుభరోసా అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మిట్టపల్లి అంజయ్య, నాయకులు పాండురంగయ్య, సత్యం, అనిల్, రామకృష్ణ, సుమన్, కృష్ణయ్య, కరుణాకర్, రాము, విష్ణువర్ధన్, శ్రీనివాస్, భాస్కర్, సత్యం, యాదయ్య, వెంకటయ్య, ప్రకాశ్, మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

మార్మోగిన గోవింద నామస్మరణ

- కనకమామిడి వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు

మొయినాబాద్‌రూరల్: శ్రీనివాస శ్రీ వెంకటేశ నామస్మరణతో వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం మార్మోగింది. బుధవారం మండలంలోని కనకమామిడి గ్రామ సమీపంలో గల హైదరాబాద్-బీజాపూర్ రహదారి పక్కన ఉన్న వేంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి బ్రహ్మోత్సవాలు మొదటిరోజు 108 కలశాభిషేకం, సుప్రభాతంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ధన్వంతరి హోమం ఘనంగా నిర్వహించారు. స్వామివారి పల్లకీసేవ నిర్వహించి భక్తులకు స్వామివారి దర్శనంతో పాటు మహా మంగళహారతి సమర్పించారు. విచ్చేసిన వేలాది మంది భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.



సామూహిక హోమాల్లో భక్తులు

కార్యక్రమంలో వ్యాపారవేత్త మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ కండిక రమేశ్, బల్వంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. గురువారం ఆలయంలో తిరు కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ లక్ష్మీకాంత్‌రెడ్డి, నిర్వాహకులు ఈశ్వర్‌రెడ్డి, అర్చకుడు నరేంద్రచారి తెలిపారు. ఇందుకు భారీ ఏర్పాట్లు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

మా గ్రామాలను మున్సిపాలిటీలో కలపొద్దు

ఎమ్మెల్యేకు ఆయా గ్రామ నాయకుల వినతి

మొయినాబాద్‌రూరల్: మొయినాబాద్ మండలంలోని 8 గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయొద్దని ఆయా గ్రామాల నాయకులు, గ్రామస్తులు ఎమ్మెల్యే కాలె యాదయ్యకు వినతి పత్రం అందజేశారు. బుధవారం చేవెళ్లలోని ఎమ్మెల్యే కార్యాలయంలో అజీజ్‌నగర్, హిమాయత్‌నగర్, ఎన్కెపల్లి, ఆయా గ్రామాల ప్రజలు మా గ్రామాలను మున్సిపాలిటీలో కలపొద్దని ఎమ్మెల్యే కలసి విన్నవించారు. మున్సిపాలిటీ వద్దు.. గ్రామ పంచాయతీలే ముద్దు, మా గ్రామాలను జీపీలుగానే ఉంచాలని కోరారు. మున్సిపాలిటీగా మార్చడంతో



ఎమ్మెల్యేకు సమస్యను విన్నవిస్తున్న గ్రామస్తులు, నాయకులు

గ్రామాలు తీవ్రంగా నష్టపోతాయని ఆయనకు వివరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

సీఐ విజయ్‌కుమార్

షాద్‌నగర్‌రూరల్: ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసుల నిఘాతో సమానమని, నేరాలను అదుపు చేయడంలో అవి ఎంతో దోహదపడతాయని సీఐ విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని చించోడ్‌లో సీసీ కెమెరాల ఏర్పాటుపై సీఐ గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు రూ.75వేలను అందజేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. గ్రామంలో ప్రతి ఒక్కరూ తమ ఇళ్లతో పాటుగా ముఖ్య కూడళ్లలో కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామపెద్దల ఏకగ్రీవ తీర్మానంతో గ్రామంలో శాశ్వత మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తుండటం అభినందనీయమన్నారు. మద్యపాన నిషేధాన్ని ఎవరూ ఉల్లంఘించినా వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం సీఐ విజయ్‌కుమార్, ఎస్ఐ బలరాంను గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు అనంతం, రఘురామ్, శ్రీనివాస్, రాజు, శ్రీధర్‌రెడ్డి, సామెల్, జంగయ్య, బాల్‌రాజ్, గణేశ్, యాదయ్య, పెంటయ్య, గిరి, శ్రీధర్, బాబా పాల్గొన్నారు.



సీఐ, ఎస్ఐని సన్మానిస్తున్న గ్రామస్తులు

సమావేశాన్ని విజయవంతం చేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి జంగయ్య

చేవెళ్ల: సీపీఐ పార్టీ వంద వసంతాల ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 28న నిర్వహించే పార్టీ జిల్లా సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య కోరారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ భవన్‌లో బుధవారం నియోజకవర్గ పార్టీ సమావేశం కార్యదర్శి కె.రామస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. పార్టీ ఏర్పడి వందేళ్లు అవుతున్న సందర్భంగా ఉత్సవాలను నిర్వహించకుంటున్నట్లు తెలిపారు.

భౌతిక దాడులు సరికాదు

- కార్యాలయంపై దాడి హేయమైన చర్య
- నిరసన కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు

ఇబ్రహీంపట్నం: బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి నిరసిస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో బుధవారం ఇబ్రహీంపట్నంలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాజ్యాంగానికి విరుద్ధంగా ఇలాంటి దాడులకు కాంగ్రెస్ కార్యకర్తలు పూనుకుంటే బీజేపీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముత్యాల భాస్కర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, జిల్లా అధికార పార్టీ ప్రతినిధి రమణారెడ్డి, మున్సిపల్ శాఖ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, నాయకులు శ్రీశైలం, రాంరెడ్డి, బాలశివుడు, రూపక్, విజయ్, శశి, శేఖర్‌రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

నిందితులను అరెస్టు చేయాలి

ఆమనగల్లు: బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడిచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను వెంటనే అరెస్టు చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్‌సింగ్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో నిరసనగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌సింగ్ మాట్లాడుతూ.. భౌతిక దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యంలో సరైంది కాదన్నారు. తిరిగి బీజేపీ దాడులకు పాల్పడితే కాంగ్రెస్ నాయకులు బయట తిరగలేరని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్లు నర్సింహ, శేఖర్, లక్ష్మణ్, శ్రీశైలంయాదవ్, కృష్ణ, చెన్నకేశవులు, విక్రంరెడ్డి, విజయ్‌కృష్ణ, కృష్ణనాయక్,



ఇబ్రహీంపట్నం: ఆందోళన ర్యాలీలో బీజేపీ నేతలు

శ్రీధర్, పాషా, నాయకులు శ్రీను, రాజు, ఆనంద్, అశోక్, ప్రశాంత్, శ్రీనివాస్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లిలో

తలకొండపల్లిలో బీజేపీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. రాష్ట్ర బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ దాడికి నిరసనగా నాయకులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు పాండు, కుమార్, పాండు, పద్మఅనిల్, తిరుపతయ్య, రాజు, గెలువలయ్య, కుమార్, యాదయ్య, లక్ష్మయ్య, శ్రీను, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

కడ్తాల్: బీజేపీ కార్యాలయంపై దాడికి నిరసనగా మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా హామీలు అమలు చేయకుండా, ప్రతిపక్ష పార్టీల మీద భౌతిక దాడులకు దిగడం



కడ్తాల్: రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

దారుణమన్నారు. ఇలాంటి దాడులు పునరావృత్తం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత సీఎం రేవంత్ రెడ్డిపై ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు భగీరథ్, మాన్యనాయక్, శంకర్‌నాయక్, రెడ్యానాయక్, సాయిలాల్‌నాయక్, శ్రీశైలంగౌడ్, రవీందర్ రెడ్డి, లక్ష్మణ్, యాదగిరి, రాందాస్‌నాయక్, వెంకటేశ్, మహేశ్, నరేశ్‌గౌడ్, ప్రేమ్‌నాయక్, రాములు, రాంచందర్, మునేశ్, శ్రీకాంత్ ఉన్నారు.